వరంగల్‌లో పోలీసు అధికారులతో కలిసి నైట్ పెట్రోలింగ్ చేస్తున్న సీపీ

పోలీసులతో కలిసి సీపీ నైట్ పెట్రోలింగ్

సుబేదారి, డిసెంబర్ 18 : వరంగల్ నగరంలో పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మంగళవారం నైట్ పెట్రోలింగ్ చేశారు. రంగంపేట, మ్యూజికల్ పార్కు, చార్‌బౌళి, పాకర్ మహల్ ప్రాంతాల్లో పోలీసు అధికారులతో కలిసి పర్యటించారు.

సీపీని కలిసిన హెడ్‌కానిస్టేబుళ్లు..

కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 19 మంది కానిస్టేబుళ్లు ఇటీవల హెడ్ కానిస్టేబుళ్లుగా ఉద్యోగోన్నతి పొందారు. హనుమకొండలో సీపీని మర్యాదపూర్వకంగా కలిశారు.

రిపబ్లిక్ డే పరేడ్‌కు ఆర్ట్స్ కాలేజీ విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ జ్యోతి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 18 : న్యూఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుంచి నలుగురు ఎన్‌సీసీ క్యాడెట్స్ (ఆర్మీ విభాగం నుంచి సీనియర్ అండర్ ఆఫీసర్ బీ ప్రశాంత్, జూనియర్ అండర్ ఆఫీసర్ ఎం భావన, కే నివేదిక, ఎయిర్‌వింగ్ విభాగం నుంచి ఫ్లైట్ క్యాడెట్ దినేశ్) ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన కాలేజీ ఎన్‌సీసీ అధికారి స్వామిషాడా, ఫ్లైయింగ్ ఆఫీసర్ బీ ప్రసాద్‌ను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఆర్మీ వింగ్ మహిళా విభాగం కేర్‌టేకర్ నాహేదా పర్వీన్, గిరిప్రసాద్ ఉన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయాల స్విమ్మింగ్ పోటీలకు వర్షిణిప్రియ..

చెన్నై ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో ఈ నెల 21 నుంచి 23 వరకు నిర్వహించే అంతర్ విశ్వవిద్యాలయాల స్విమ్మింగ్ పోటీల్లో ఆర్ట్స్ కాలేజీలో బీఎస్సీ చదువుతున్న వర్షిణిప్రియ పాల్గొంటున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకర జ్యోతి తెలిపారు. బుధవారం కాలేజీలో ఆమెను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పుల్లా రమేశ్, ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు షఫీ

'సమగ్రశిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి'

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 18 : సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని టీఎస్ఎస్‌యూఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండీ షఫీ డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. సమగ్రశిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేయాలని, అప్పటివరకు ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలన్నారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. ఉగ్యోగ విరమణ చేస్తున్న వారికి, చేసిన వారికి బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలన్నారు. ఉద్యోగులందరికీ రీ-ఎంగేజ్ విధానాన్ని తీసేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని కోరారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, రాష్ట్ర కమిటీ బాధ్యులు మొగిలిచర్ల శ్రీనివాస్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చేరాల అర్చన, వర్కింగ్ ప్రెసిడెంట్ కే క్రాంతికుమార్, హనుమకొండ మహిళా అధ్యక్షురాలు ఉమారాణి పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై విత్తనాలు

దామెర, డిసెంబర్ 18 : మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో రైతులకు సబ్సిడీపై వరివిత్తనాలు అందిస్తున్నామని ఏవో రాకేశ్ బుధవారం తెలిపారు. ఆర్ఎన్ఆర్-15048(తెలంగాణ సోనా) రకం అందుబాటులో ఉంచామన్నారు. సబ్సిడీపోను 15కిలోల బ్యాగుకు రైతులు రూ.400 చెల్లించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, KARRA PRAVEENA (New Name) Previousely called DEEPIKA MUDUGANTI (Old Name), R/o H.No. 1-9-1273/54/1, Sri Rama Rao Colony, Subedari, Hanumakonda Dist., T.G., India and Solemnly declare.
NTW-000

PASSPORT MISSING

I, Kothagattu Mounika D/o Kothagattu Lingaiah, R/o H.No. 1-8-393, Balasamudram, Hanamkonda, Hanumakonda Dist. Warangal. I lost my Passport. Passport No. S7660577 While Travelling in Auto from Adalath Centre to Collectorate Office on my personal work, so if found Please let me know Contact Number:
8106265735

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్ఆర్ఎస్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్రః 8109994456.
NT-326623

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బడి బయట విద్యార్థుల గుర్తింపునకు ప్రత్యేక సర్వే

- విద్యార్థులను బడికి పంపడం తల్లిదండ్రుల బాధ్యత
- ఇన్‌చార్జి కలెక్టర్ సత్య శారద

అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారద

హనుమకొండ, డిసెంబర్ 18 : పాఠశాలల్లో నమోదైన ఏ ఒక్క విద్యార్థి బడి బయట ఉండరాదని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా విద్యాశాఖ, కార్మిక శాఖ, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, పోలీసు శాఖలతో ఈ నెలలో చేపట్టనున్న బడి బయటి విద్యార్థుల సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 6 నుంచి 14 సంవత్సరాల విద్యార్థులందరూ పాఠశాలల్లో చేరేలా చూడాలన్నారు. పాఠశాలలో నమోదై బడికి రాకుండా ఉండే విద్యార్థులను గుర్తించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో నెల రోజుల కంటే ఎక్కువ గైర్హాజరైన విద్యార్థులను గుర్తించి వారిని బడి బయట విద్యార్థులు(ఓఎస్‌సీ)గా గుర్తించాలని తెలిపారు. 15 నుంచి 19 సంవత్సరాల వయసు మధ్య ఉన్న వారు విద్యను ఆపేస్తే ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా విద్యాభ్యాసం కొనసాగించేలా వారిని ప్రేరేపించాలన్నారు. సర్వే జరినే విధానం, సర్వేకు అవసరమైన ప్రొఫార్మా, సూచనలను జిల్లా విద్యాశాఖ అధికారి అధికారులకు తెలిపారు. ఇటుక బట్టి ప్రాంతాలు, పని ఆవాసాలు, వలస వచ్చే కార్మికులు ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రత్యేక సర్వే చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, గుణాత్మక విద్య సమన్వయ అధికారి శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, పోలీసు అధికారి వెంకన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడి పేదలకు పంచాలి

కాజీపేట, డిసెంబర్ 18 : నగరంలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించి అర్హులైన పేదలకు పంచి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం జిల్లా నాయకుడు చుక్కయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాజీపేట పార్టీ కార్యాలయంలో జంపాల రమేశ్ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల్లో ఇండ్లు కట్టుకుని నివసిస్తున్న పేదలకు జీవో నంబర్ 58, 59 ప్రకారం పట్టాలు ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం వహిస్తున్నదని విమర్శించారు. సమస్యలను పరిష్కరించకుంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. పార్టీ నాయకులు సాంబయ్య, మల్లేశం, మదన్‌చారి, కలకోటి విమల పాల్గొన్నారు.

కేంద్ర హోం శాఖ మంత్రి క్షమాపణ చెప్పాలి

శాయంపేట, డిసెంబర్ 18 : లోక్‌సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించడం దుర్మార్గమని, తక్షణమే క్షమాపణ చెప్పాలని బహుజన సంక్షేమ సంఘం (బీఎస్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ డిమాండ్ చేశారు. బుధవారం శాయంపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. విజయ్ కుమార్, ప్రసాద్, గౌతమ్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై అశ్రద్ధ చేస్తే చర్యలు

ఐనవోలు, డిసెంబర్ 18 : నర్సరీల్లో మొక్కల పెంపకంపై అశ్రద్ధ చేస్తే చర్యలు తప్పవని డీఆర్డీవో మేన శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం డీఆర్డీవో పెరుమాండ్లగూడెం, పున్నేల్ గ్రామాల్లోని నర్సరీలను సందర్శించారు. నర్సరీల్లో ఆయా గ్రామాలకు కేటాయించిన టార్గెట్స్ ప్రకారం మొక్కలు పెంచాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్లాంటేషన్ సూపర్‌వైజర్ పెద్ది శ్రీనివాస్, ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు, ఎంపీవో రఘుపతిరెడ్డి, ఏపీవో నక్క కుమారస్వామి, ఈసీ ప్రదీప్, టీఏ నీరజ, రమేశ్, కార్యదర్శులు మాలతి, రఫీ, అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్స్ రాజు, కుమార్, జ్యోతిలక్ష్మి ఉన్నారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

మడికొండ, డిసెంబర్ 18 : ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటనపై మడికొండ పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ కిషన్ కథనం ప్రకారం.. కడిపికొండలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన దేవర చంద్రశేఖర్(23) 2023లో డిగ్రీ పూర్తి చేశాడు. కొన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించకపోవడంతో తరుచూ బాధపడుతుండేవాడు. ఈ క్రమంలో మంగళవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. తల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అలాగే రింగ్‌రోడ్డుపై సోమిడి క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై కేసు నమోదైంది. సోమిడికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి బోయిని కొమురయ్య ఈ నెల 7న ధర్మసాగర్ నుంచి కాజీపేటకు బైక్‌పై రింగ్‌రోడ్డు మీదుగా వస్తున్నాడు. సోమిడి క్రాస్ వద్ద కొమురయ్యను హనుమకొండ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు ఢీకొంది. కొమురయ్య కుమారుడు నాగరాజు బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

కేయూలో 'క్రికెట్' ఘర్షణ

బీపీఈడీ, ఎంబీఏ విద్యార్థుల మధ్య గొడవ

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 18 : కేయూలో విద్యార్థులు కొట్టుకున్నారు. బీపీఈడీ-ఎంబీఏ విద్యార్థుల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో ఘర్షణ జరిగింది. బుధవారం యూనివర్సిటీ మైదానంలో విద్యార్థులు క్రికెట్ ఆడుతున్నారు. మ్యాచ్‌లో జరిగిన చిన్నగొడవతో ఒక్కసారిగా వందల మంది విద్యార్థులు అక్కడి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న కేయూ పోలీసులు అక్కడికి చేరుకుని విద్యార్థులను పంపించారు. కాగా మంగళవారం రాత్రి పీజీ విద్యార్థి తాగి వచ్చి న్యూపీజీ హాస్టల్‌లో గొడవ చేయడం, పోలీసులు అతడిని స్టేషన్‌కు తీసుకెళ్లినట్లు సమాచారం. యూనివర్సిటీ అధికారులు ఆ విద్యార్థి హాస్టల్ అడ్మిషన్‌తో పాటు మెస్ కార్డు కూడా రద్దు చేసినట్లు తెలుస్తోంది.

కెమిస్ట్రీ పాఠ్యప్రణాళికా అధ్యక్షురాలిగా సవితాజ్యోత్స్న

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 18 : కాకతీయ విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగ పాఠ్యప్రణాళికా అధ్యక్షురాలిగా ప్రొఫెసర్ సవితా జ్యోత్స్నను నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జ్యోత్స్న ప్రస్తుత పాఠ్యప్రణాళికా అధ్యక్షురాలు జ్యోతి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు జ్యోత్స్నను అభినందించారు.

రూ.7లక్షల విలువైన గుట్కాలు పట్టివేత

సుబేదారి, డిసెంబర్ 17 : టాస్క్‌ఫోర్స్ పోలీసులు హనుమకొండ పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం రూ.7.23లక్షల విలువైన గుట్కా ప్యాకెట్లు పట్టుకున్నారు. రెడ్డికాలనీలో రాజ్‌రోహిత్ మహేందర్ నుంచి ఈ గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని హనుమకొండ పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు.

హాస్టల్ సౌకర్యం కల్పించాలని విద్యార్థుల ధర్నా

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 18 : కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజినీరింగ్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని బీఎస్ఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు కాలేజీ నుంచి పరిపాలనా భవనం వరకు భారీ ర్యాలీ తీశారు. అనంతరం ధర్నా చేపట్టారు. ప్లకార్డులు పట్టుకొని యూనివర్సిటీ అధికారులు వెంటనే హాస్టల్ వసతి కల్పించాలని ఆందోళనకు దిగారు. హాస్టల్ సదుపాయం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని బీఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జి కళ్లేపల్లి ప్రశాంత్, అధ్యక్షుడు శివకుమార్ వీసీ ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. త్వరగా విద్యార్థులందరికీ హాస్టల్ వసతి కల్పించాలని వినతిపత్రం అందజేశారు. కేయూ కమిటీ నాయకులు రాజేశ్, ధర్మేందర్, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

బాక్సింగ్ క్రీడాకారుల ఆందోళన

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 18 : హనుమకొండ జేఎన్ఎస్‌లో జరుగుతున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహిస్తున్న బాక్సింగ్ ఎంపికల వద్ద క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మసాగర్‌కు చెందిన సీహెచ్ అఖిల్, శ్రీమన్‌రాజ్ 500 గ్రాముల బరువు తక్కువగా ఉన్నారని బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బూజగుండ్ల రవీందర్‌కుమార్ ఎంపిక చేయలేదు. రాష్ట్ర స్థాయి పోటీలు వారం రోజుల్లో ఉన్నాయని, అప్పటివరకు అరకిలో బరువు పెరగొచ్చని చెబుతుండగా.. 'సెలక్షన్ లేదు.. ఏమీ లేదు.. ఇక్కడి నుంచి పో..' అంటూ దూషించాడని క్రీడాకారులు చెప్పారు. అధ్యక్షుడు రవీందర్‌కుమార్ మాత్రం నిబంధనలు ఒప్పుకోవని, అవగాహన లేకుండా ఎంపికలకు వస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. కాగా, ఇటీవల జరిగిన బాక్సింగ్ ఎంపికల పోటీల్లో ఒక్కో క్రీడాకారుడి నుంచి రూ.300 వసూలు చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంతో వ్యక్తికి తీవ్రగాయాలు

కాజీపేట, డిసెంబర్ 18 : కాజీపేట పట్టణంలోని డీమార్టు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని విష్ణుపురికి చెందిన చేతి శ్రీనివాస్ ద్విచక్రవాహనంపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో శ్రీనివాస్‌కు తీవ్రగాయాలు కాగా, స్థానికులు 108 వాహనంలో దవాఖానకు తరలించారు. ట్రాఫిక్ స్తంభించిపోగా, విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించి విచారణ చేపట్టారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ పంపిణీ

ఐనవోలు, డిసెంబర్ 18: సీఎం కప్ క్రీడా పోటీల్లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు స్పోర్ట్స్ టీ షార్ట్స్‌ను ఎస్సై పస్తం శ్రీనివాస్ బహూకరించారు. మండల స్థాయిలో జరిగిన సీఎం కప్ పోటీల్లో ప్రతిభకనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన 49 మంది విద్యార్థులకు ఎస్సై సొంత ఖర్చులతో రూ. 20 వేల విలువైన స్పోర్ట్స్ టీషర్ట్స్ అందజేశారు. కానిస్టేబుల్ శ్రీనివాస్ ఉన్నారు.

ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఆంజనేయులు

హనుమకొండ, డిసెంబర్ 18 : మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కేంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడిగా పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా హసన్‌పర్తి ఎంపీడీవో జూలూరు ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఈ ఎన్నికలకు జడ్పీ సీఈవో విద్యాలత ఎన్నికల అధికారిగా, సహాయ ఎన్నికల అధికారిగా జడ్పీ డిప్యూటీ సీఈవో రవి వ్యవహరించారు. ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా నందం విజయ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామడుగు లక్ష్మీప్రసన్న, కార్యవర్గ సభ్యులుగా గుండె బాబు, కమటం అనిల్ కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గం 2026 వరకు పనిచేస్తుంది. కార్యక్రమంలో శాయంపేట, నడికూడ, భీందేవరపల్లి ఎంపీడీవోలు ఫణిచంద్ర, శ్రీనివాస్, వీరేశం, జిల్లా పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు రాంబాబు, సునీల్, రామ్మోహన్, సురేశ్ పాల్గొన్నారు.

కోర్టులో మహిళలకు ఆరోగ్యంపై అవగాహన

వరంగల్ లీగల్, డిసెంబర్ 18 : జిల్లా కోర్టు సముదాయంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీసీవోడీ, క్రమరహిత పీరియడ్స్, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్, వ్యంధ్యత్వం వంటి ఆరోగ్య సమస్యలపై నయీంనగర్‌లోని డాక్టర్ వాసవీస్ హాస్పిటల్ డైరెక్టర్ వాసవీరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వరంగల్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి వీబీ నిర్మలా గీతాంబ, వరంగల్ 1వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి బీ అపర్ణాదేవి, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మాతంగి రమేశ్‌బాబు, జీవన్ గౌడ్, ఎల్ రమేశ్‌బాబు, మహ్మద్ ముదస్సిర్ అహ్మద్ హాజరయ్యారు.

కాజీపేటలో కార్డన్‌సెర్చ్

కార్డన్ సెర్చ్‌లో పాల్గొన్న పోలీసులు

కాజీపేట, డిసెంబర్ 18 : కాజీపేట పట్టణం 62వ డివిజన్ పరిధిలోని వైఎస్సార్ నగర్ కాలనీలో బుధవారం రాత్రి సీఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, అనుమానిత వ్యక్తులను గుర్తించి, వారి చిరునామా సేకరించి వదలి పెట్టారు.

విద్యుత్ వినియోగదారులకు చేరువగా సీజీఆర్ఎఫ్..

సమస్యలు పరిష్కరించాలని ఫోరం చైర్మన్ వేణుగోపాలచారికి వినతిపత్రం అందజేస్తున్న విద్యుత్ వినియోగదారులు

హనుమకొండ, డిసెంబర్ 18 : సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వినియోగదారులకు చేరువగా విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్)ను ఏర్పాటు చేసినట్లు ఫోరం చైర్మన్ ఎన్‌వీ వేణుగోపాలచారి తెలిపారు. ఫోరంలో చైర్మన్‌తో పాటు ముగ్గురు సభ్యులు ఉంటారన్నారు. బుధవారం హనుమకొండ టౌన్‌లోని యాదవనగర్, నయీంనగర్, గోపాల్‌పూర్ సబ్ స్టేషన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారాననికి గోపాల్‌పూర్ సబ్ స్టేషన్ ఆవరణలో లోకల్ కోర్టు (సదస్సు) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కోర్టుల్లో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకం కంటే ఎక్కువగా వచ్చిన బిల్లులు, కేటగిరీ మార్పు, సర్వీసు రద్దుకు సంబంధించి వినియోగదారులు రాతపూర్వకంగా ఫిర్యాదులు అందించొచ్చని సూచించారు. సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వినియోగదారులు ఫోరం దృష్టికి తీసుకొస్తే పరిష్కరించనున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం, అమలులో జాప్యానికి వినియోగాదారులకు పరిహారం చెల్లించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఫిర్యాదు చేసినప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని, సమస్యల పరిష్కారం కాకపోతే సీజీఆర్ఎఫ్ ఆఫీసు వరంగల్, సెక్షన్, సబ్ డివిజన్, డివిజన్ ఆఫీస్‌లో ఫిర్యాదు చేయొచ్చన్నారు. cpcgrf@tsnpdcl.inకు మెయిల్ లేదా 9440811299, 8333923840, 9491307004కు వాట్సప్ ద్వారా, http://210.212.223.83:9070/CgrfWebsite.jsps:// or http://tsnpdcl.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదులు చేయొచ్చని తెలిపారు. ఫోరం మెంబర్లు రమేశ్, చరణ్‌దాస్, హనుమకొండ టౌన్ డీఈ సాంబారెడ్డి, ఏడీఈ రాజు, ఏఈలు తారాచందర్, లక్ష్మణ్‌నాయక్, నవీన్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో వరంగల్ జోన్ అధ్యక్షుడిగా రాజానాయక్

హనుమకొండ, డిసెంబర్ 18 : టీజీ ట్రాన్స్‌కో ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ వరంగల్ జోన్ అధ్యక్షుడిగా జనగామ ఏడీఈ వాంకుడోత్ రాజానాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం హనుమకొండ నక్కలగుట్టలోని గిరిజన భవన్ కార్యాలయంలో టీజీ ట్రాన్స్‌కో వరంగల్ జోన్ ఉద్యోగుల అసోసియేషన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఆజ్మీరా శ్రీరాంనాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజా నాయక్, ఉపాధ్యక్షుడిగా జాటోత్ మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుగులోత్ తిరుపతి, కోశాధికారిగా మూనావత్ బాలాజీ, అకౌంట్స్ సెక్షన్ సెక్రటరీగా గుగులోత్ దేవీసింగ్ ఎన్నికయ్యారు. ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాజా నాయక్ తెలిపారు. తనపై నమ్మకముంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎన్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీని కలిసి పూలమొక్క అందజేశారు.

జేఎన్ఎస్‌లో కొనసాగుతున్న సీఎం కప్ పోటీలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 18 : హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్ఎస్)లో సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు ఆనందోత్సవాల మధ్య జరుగుతున్నాయి. రెండోరోజు 25 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. గురువారం ఈ పోటీలు ముగుస్తాయని జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోత్ అశోక్‌కుమార్ తెలిపారు. కబడ్డీ, స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, యోగ, చెస్, నెట్‌బాల్, బాక్సింగ్, సైక్లింగ్, జూడో క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తారని చెప్పారు. సాయంత్రం 4 గంటలకు జేఎన్ఎస్‌లోని హ్యాండ్‌బాల్ కోర్టులో ముగింపు సమావేశం ఉంటుందని, సాట్ చైర్మన్ శివసేనారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేస్తారని చెప్పారు. జిల్లా స్థాయిలో విజేతలైన క్రీడాకారులు హ్యాండ్‌బాల్ కోర్టులో గురువారం సాయంత్రం 3 గంటలకు రిపోర్ట్ చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలు హనుమకొండలోని జిమ్నాస్టిక్ హాల్‌లో గురువారం సాయంత్రం నిర్వహిస్తారని డీవైఎస్‌వో తెలిపారు.

బ్యాడ్మింటన్ విజేతలకు అభినందనలు..

హనుమ